TELTEL/2021/81079 ఆంధ్రప్రదేశ్
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
CIRCULATED FROM TELANGANA, ANDHRA PRADESH, TAMIL NADU AND KARNATAKA

## ఆంధ్రప్రదేశ్ ఎడ్ సెట్ 2024 నోటిఫికేషన్ వచ్చేసింది... ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్లు ప్రారంభం





ఏపీ ఎడ్ సెట్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం అయ్యాయి. ఈతల ఏడాది ఆంధ్రా యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తోంది. ఈ మేరకు నోటిఫికేషన్ విడుదలైంది. 2024 జూన్ 8వ తేదీన ప్రవేశపరీక్షను ఆన్‌లైన్‌లో నిర్వహించనున్నారు. ఎడ్ సెట్ 2024 ద్వారా రెండేళ్ల బిఇడి కోర్సుతో పాటు స్పెషల్ బిఇడి కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. బిఇడి కోర్సులు చేయాలనుకునే అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది.

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

| శుక్రవారం, ఏప్రిల్ 19, 2024 | AKSHARA VIJETHA Telugu Daily | సంపుటి : 4 | సంచిక : 193 | వెల : రూ. 6.00 | పేజీలు : 05 |
|---|---|---|---|---|---|

# కోడి కత్తి శీను లాయర్ ఎంట్రీ.. రాయి తగిలితే పెద్ద గాయమే అవ్వాలిగా!

- సీఎం జగన్‌పై రాయి దాడి కేసులో ఆసక్తికర మలుపు
- నిందితుడి తరపున 'కోడి కత్తి శీను' లాయర్ ఎంట్రీ
- న్యాయ పోరాటం చేస్తానంటున్న లాయర్ సలీం



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై జరిగిన రాయి దాడి కేసులో నిందితుడు వేముల సతీష్ కుమార్‌ను పోలీసులు గురువారం (ఏప్రిల్ 19) అరెస్ట్ చేశారు. హత్యాయత్నం కేసులో సతీష్‌ను ఏ1గా పోలీసులు చేర్చారు. నిందితుడు సతీష్‌ను గురువారం సాయంత్రం పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. సతీష్ తరపున న్యాయవాది సలీం వాదనలు వినిపించారు. గతంలో కోడికత్తి శ్రీను కేసులోనూ నిందితుడి తరపున వాదించింది లాయర్ సలీమే కావడం గమనార్హం. కోడికత్తి శ్రీనుకు బెయిల్ రావడంతో సలీమ్ కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు సతీష్ తరపున కూడా పోరాటం చేస్తానంటున్నారు సలీమ్. అంతేకాదు, 'రాయి తగిలితే పెద్ద గాయమవ్వాలి కదా' అంటూ ఆయన ప్రశ్నిస్తున్నారు. ఇదంతా వైఎస్ జగన్ రాజకీయ వ్యూహాల్లో భాగమేనని ఆయన వాదిస్తున్నారు.

విజయవాడ అజిత్‌సింగ్ నగర్‌లో ఏప్రిల్ 13వ తేదీ రాత్రి మేమంతా సిద్ధం బస్సు యాత్రలో ఉన్న సీఎం జగన్‌పై రాయితో దాడి చేసిన విషయం తెలిసిందే. సీఎం జగన్ కణతకు గురిచూసి రాయితో దాడి చేయడంతో ఆయన కంటి పైభాగంలో తీవ్ర గాయమైంది. అయితే, ప్రజలకు అభివాదం చేస్తూ.. సీఎం జగన్ పక్కకు తిరగడంతో ఆయన ఎడమ కంటి కనుబొమ్మ పైభాగాన గాయమైంది. అదే రాయి మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్‌కు కూడా తగలడంతో ఆయన కూడా గాయపడ్డారు.

ప్రాథమిక చికిత్స తర్వాత సీఎం జగన్ యాత్ర కొనసాగించారు. అనంతరం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. ఆ తర్వాత ఒక్క రోజు విశ్రాంతి తీసుకొని 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర కొనసాగిస్తున్నారు. రాయి దాడి ఘటనలో నిందితుడు సతీష్ కుమార్‌కు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. నెల్లూరు జైలుకు తరలించాల్సిందిగా పోలీసులను న్యాయమూర్తి ఆదేశించారు.

ఇదిలా ఉండగా.. కిందటిసారి ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు వైఎస్ జగన్‌పై కోడి కత్తి దాడి ఘటన సంచలనం సృష్టించింది. ఈసారి ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు వైఎస్ జగన్‌పై రాయి దాడి ఘటన సంచలనంగా మారింది. ఈ రెండు కేసుల్లోనూ నిందితుల తరపున వాదిస్తోంది ఒకే లాయర్ (సలీం) కావడం చర్చనీయాంశంగా మారింది.

## మావోయిస్టుల చేతిలో బీజేపీ నేత హత్య

– పోలింగ్‌కు ముందు బస్తర్ జిల్లాలో ఘటన




నారాయణ్ పూర్/బస్తర్ : పార్లమెంట్ ఎన్నికలకు సరిగ్గా ముందు రోజు మావోయిస్టులు బస్తర్ ప్రాంతంలోని నారాయణ్‌పూర్ జిల్లాలో ఒక బీజేపీ నేతను హత్య చేశారు. బుధవారం రాత్రి పదకొండు గంటల సమయంలో మావోయిస్టులు దండవాన్ గ్రామ ఉప సర్పంచ్, బిజెపి స్థానిక నాయకుడు పంచం దాస్‌పై మారణాయుధాలతో దాడి చేసి హత్య జేశారు. ఆ తరువాత శవాన్ని రోడ్డుపై పడవేశారు.

ఈ ఘటన అనంతరం మావోయిస్టులు అ చుట్టుపక్కల అనేక చోట్ల బ్యానర్లు, పోస్టర్లు, కరపత్రాలు కూడా వేశారు. పంచం దాస్ ప్రజా వ్యతిరేకి అని, అవినీతికి, లంచగొండితనానికి ఆయన పేరుమోసిన వాడని ఆరోపిస్తూ.. ఇవన్నీ బయటకు రాకుండా వుండటానికి పోలీసు ఇన్ ఫార్మర్‌గా కూడా పని చేస్తున్నాడని కరపత్రాలు, పోస్టర్లలో పేర్కొన్నారు. ఎన్నికలను బహిష్కరించాలనే నినాదాలను కూడా బ్యానర్లలో రాశారు.

ఈ ఘటన తరువాత చుట్టుప్రక్కల గ్రామాలలో పోలీసుల కూంబింగ్ ఆపరేషన్ పెంచినట్లు ఎస్పీ తెలిపారు. అయితే మంగళవారం పోలీసులతో జరిగిన భీకర ఎదురుకాల్పుల్లో 29 మంది మావోయిస్టులు మృతిచెందిన దానికి ప్రతికారంగా బిజెపి నాయకున్ని హత్య జేసినట్లు కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గడిచిన రెండు సంవత్సరాలలో కనీసం ఆరుగురు బీజేపీ నాయకులను మావోయిస్టులు హతమార్చారు.

## మహిళ తలలోకి ప్రవేశించిన మెదడు తినే పురుగు



చైనాకు చెందిన ఓ మహిళ తలలోకి మెదడు తినే అమీబా చేరింది. బాలముతియా మాండ్రిల్లారిస్ అనే ప్రాణాంతక జీవి 77 ఏళ్ల వయసున్న మహిళ తలలో చేరినట్టు వైద్యులు గుర్తించారు. శ్వాస తీసుకోవడం కూడా కష్టంగా మారడంతో ఆమెను వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. అయితే ఆమె పరిస్థితి విషమించి మరణించింది. మహిళ ఆసుపత్రిలో సుమారు 8 రోజులు వైద్యం పొందినట్టు వైద్యులు వెల్లడించారు.

## ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024లో ముంబై ఇండియన్స్ జట్టు మూడో విజయాన్ని సాధించింది.




పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఉత్కంఠ మ్యాచులో 9 పరుగుల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసి 192/7 పరుగులు చేసిన ముంబై.. అనంతరం పంజాబ్‌ను 183 పరుగులకు ఆలౌట్ చేసింది. ఈ ఫలితంతో ఈ సీజన్‌లో ముంబై ఇండియన్స్ మూడో విజయాన్ని, పంజాబ్ ఐదో ఓటమిని నమోదు చేసింది.

193 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్‌కు.. ఆదిలోనే భారీ ఎదురుదెబ్బ తగిలింది. టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా 2, గెరాల్డ్ కొయెట్జీ 2 వికెట్లతో చెలరేగడంతో 2.1 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయింది. సామ్ కర్రన్ (6), ప్రభ్ సిమ్రాన్ సింగ్ (0), రిలీ రూసో (1), లియామ్ లివింగ్ స్టోన్ (1)లు ఔట్ అయ్యారు. దీంతో పంజాబ్ ఓటమి ఖాయమని అంతా భావించారు. కానీ ఈ సీజన్‌లో విశేషంగా రాణిస్తున్న శశాంక్ సింగ్ (25 బంతుల్లో 41 రన్స్), అశుతోష్ శర్మ (28 బంతుల్లో 61 రన్స్) చేయడంతో అనూహ్యంగా పంజ్ కింగ్స్ పోటీలోకి వచ్చింది. ఓ దశలో 16 ఓవర్లకు 165/7తో నిలిచింది. క్రీజులో అశు తోశ్ శర్మ ఉండటంతో పంజాబ్ గెలిచేలా కనిపించింది. కానీ 17వ ఓవర్ వేసిన బుమ్రా కేవలం 3 పరుగులు మాత్రమే ఇచ్చాడు. దీంతో చివరి 3 ఓర్లలో పంజాబ్‌కు 25 పరుగులు అవసరమయ్యాయి. కానీ 18 ఓవర్ తొలి బంతికే అశుతోష్ శర్మ ఔట్ కావడంతో పంజాబ్ ఆశలపై నీళ్లు చల్లినట్లయింది. అప్పటికే బ్యాటర్లంతా ఔట్ కాగా.. హర్‌ప్రీత్ బ్రార్, రబాడా కూడా ఔట్ కావడంతో పంజాబ్ కథ ముగిసింది. విజయానికి 9 పరుగుల దూరంలో నిలిచిపోయింది. 19.1 ఓవర్లలో పంజాబ్.. 183 పరుగులకు ఆలౌట్ అయింది. ముంబై బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా 3, గెరాల్డ్ కొయెట్జీ 3, ఆకాశ్ మధ్వాల్ 1, హార్దిక్ పాండ్యా 1, శ్రేయస్ గోపాల్ 1 వికెట్ పడగొట్టారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 192/7 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్ (53 బంతుల్లో 78 రన్స్), రోహిత్ శర్మ (25 బంతుల్లో 36 రన్స్), తిలక్ వర్మ (18 బంతుల్లో 34 రన్స్) రాణించారు. పంజాబ్ కింగ్స్ బౌలర్లలో హర్షల్ పటేల్ 3 వికెట్లు, సామ్ కర్రన్ 2 వికెట్లు, కగిసో రబాడ 1 వికెట్ పడగొట్టారు.

## వైఎస్ వివేకా హత్య కేసులో సంచలనం.. చంద్రబాబు, పవన్, షర్మిల, సునీతలకు కోర్టు కీలక ఆదేశాలు

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల వేళ మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు.. రాజకీయ వేడిని రాజేస్తోంది. అధికార ప్రతిపక్షాలు.. వివేకా హత్య కేసుపై పరస్పర ఆరోపణలు గుప్పించుకుంటున్నారు. ఐదేళ్ల క్రితం జరిగిన వివేకా హత్యకు సంబంధించిన కేసు ఇప్పటికీ సీబీఐ దర్యాప్తు జరుపుతోంది. ఈ కేసులో అరెస్టులు, అనుమానితుల విచారణ, సాక్షుల విచారణ ఇప్పటికే జరిగాయి. ఈ క్రమంలోనే తాజాగా కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రతిపక్ష నేతలు చంద్రబాబు, పవన్, షర్మిల, సునీతలకు కోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విషయాన్ని ప్రతిపక్ష నేతలు ప్రస్తావించకూడదని కడప కోర్టు సంచలన ఉత్తర్వులు ఇచ్చింది. వైఎస్ వివేకానంద రెడ్డి హత్యకు వైఎస్సార్‌సీపీ నేతలే కారణమని.. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతిపక్ష పార్టీలన్నీ తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఇక ఏపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికార వైసీపీపై మాటల దాడి పెంచేందుకు విపక్ష పార్టీల నేతలు వివేకా హత్య కేసును ప్రస్తావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఎన్నికల వేళ వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు ప్రస్తావన తీసుకురావడాన్ని ఖండిస్తూ వైసీపీ నేత సురేష్ బాబు కడప కోర్టును ఆశ్రయించారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య విషయంపై ప్రతిపక్ష నేతలు ఎన్నికల ప్రసంగాల్లో మాట్లాడకుండా ఆదేశాలు ఇవ్వాలని తన పిటిషన్‌లో సురేష్ బాబు కోర్టును కోరారు. ఎన్నికల వేళ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్ వివేకానంద రెడ్డి మర్డర్ కేసు సంచలనం సృష్టిస్తోంది. వైఎస్ వివేకా హత్యకు వైసీపీ నేతలే కారణమని ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల, సునీత, చంద్రబాబు, పవన్ కల్యాణ్ తదితర ప్రతిపక్ష నేతలు అధికార పార్టీపై తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. మరీ ముఖ్యంగా వైఎస్ షర్మిల, వైఎస్ సునీతలు వివేకా హత్యకు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నేనని ఆరోపిస్తున్నారు. దీంతో వివేకా మర్డర్ కేసుపై ఇరు పార్టీల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది. ఈ క్రమంలో సురేష్ బాబు వేసిన పిటిషన్‌పై గురువారం విచారణ జరిపిన కడప కోర్టు.. ప్రతిపక్ష నేతలకు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఇక నుంచి వైఎస్ వివేకా హత్యపై ఎవరూ మాట్లాడకూదని కడప కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. వైఎస్ వివేకా హత్య ప్రస్తావన తీసుకురావొద్దని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి, తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, వైఎస్ వివేకానంద రెడ్డి కుమార్తె వైఎస్ సునీతలను కడప కోర్టు ఆదేశించింది.

## ప్రేమించట్లేదని యువతిని కత్తితో పొడిచి చంపిన యువకుడు

కర్ణాటకలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ప్రేమను నిరాకరించినందుకు ఓ యువకుడు యువతిని కిరాతకంగా చంపేశాడు. హుబ్లిలో ఈ ఘటన జరిగింది. కాంగ్రెస్ కార్పొరేటర్ కూతురు నేహ (24) %బీవీబీ% కాలేజీలో చదువుతోంది. సీనియర్ అయిన ఫయాజ్ కొంతకాలంగా ప్రేమ పేరుతో ఆమె వెంట పడుతున్నాడు.

నేహ అతని ప్రేమని నిరాకరించడంతో యువతి మెడపై విచక్షణ రహితంగా 9సార్లు కత్తితో పొడిచి దారుణంగా చంపేశాడు. విషయం తెలుసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## బీఫామ్ అందుకున్న సీఎం రమేష్



**అక్షర విజేత విశాఖ బ్యూరో:** అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం బిజెపి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న సీఎం రమేష్ గురువారం బిజెపి సీనియర్ నాయకులు మాధవ్ చేతుల మీదుగా బీఫామ్ అందుకున్నారు, ఈ సందర్భంగా రమేష్ తనకు ఎంపీ అభ్యర్థిగా అనకాపల్లి నుండి అవకాశం కల్పించినందుకు గాను ప్రధాన మోడీకి పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు



**అక్షరవిజేత,శ్రీశైలం:** శ్రీశైల ఆలయం లోక కళ్యాణం కోసం గురువారం ఉదయం ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం. విశేషపూజలు నిర్వహించబడ్డాయి.

## పాస్టర్ ల సమావేశం పాల్గొన్న కేశినేని శివనాథ్, వసంత





**అక్షర విజేత మైలవరం, గొల్లపూడి ప్రతినిధి** విజయవాడ రూరల్ గొల్లపూడి లో పాస్టర్ ల ఆత్మీయ సమావేశం లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) మైలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాదు.గొల్లపూడి పార్టీ కార్యాలయం లో గురువారం నాడు మైలవరం నియోజకవర్గ పరిధిలోని దైవ సేవకులతో అత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో పాల్గొన్న శివనాథ్ (చిన్ని) వసంత కృష్ణ ప్రసాదు దైవ సేవకులతో మాట్లాడుతూ..ప్రభువు కి క్రీస్తు ఏసు సేవకులుగా ఉన్న మీ అందరి అశీస్సులు దీవెనలు ప్రార్థన లు మాకు అందజేసి మా విజయం కోసం సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు పాస్టర్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించిన తెదేపా అభ్యర్థి వసంత

**అక్షర విజేత మైలవరం, గొల్లపూడి ప్రతినిధి:** మైలవరం నియోజకవర్గ తేదేపా అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు గురువారం ఉదయం కొండపల్లి ఏ కాలనీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఇంటింటికి తిరుగుతూ ఆయన సైకిల్ గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా మహిళలు హారతులు ఇచ్చి కేపీ కి ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు వీరతిలకం దిద్దారు. మైలవరం నియోజకవర్గంలో తిరుగులేని విజయంతో వర్ధిల్లాలని మహిళలు ఆకాంక్షించారు.ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ..తనతోపాటు విజయవాడ పార్లమెంటు అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) కి కూడా తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలన్నారు.రాష్ట్ర అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సూపర్ సిక్స్ పథకాల గురించి పొందుపరిచిన కరపత్రాలను ప్రతి ఇంటిలో తన కుటుంబ సభ్యులకు అందజేశారు.ఎన్డీఏ కూటమి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి రావలసిన ఆవశ్యకత గురించి వివరించారు. మీ ఆశీస్సులు, దీవెనలు తప్పనిసరిగా తనకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు.బీజేపీ నాయకులు, జన సైనికులు, మహిళలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆనంద్ అన్నకు మద్దతు ఇవ్వండి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి



**అక్షర విజేత గోపాలపట్నం:** గ్రేటర్ విశాఖ పశ్చిమ నియోజకవర్గం లో వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న ఆడారి ఆనంద్ కుమార్ కు మద్దతు ఇవ్వండి, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయండి, అంటూ పశ్చిమ నియోజకవర్గం పరిశీలనకులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు మరియు రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణకుమారి ప్రచారాన్ని నిర్వహించారు, గురువారం 56వ వార్డు ఇంచార్జ్ ఆర్డర్ శ్రీను ఆధ్వర్యంలో వైసీపీ విశాఖపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే ఆడారి ఆనంద్ కుమార్ సతీమణి ఆడారి మాలతి తో కలిసి రమణి కుమారి ఎన్నికల ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు, ప్రచారంలో భాగంగా నియోజకవర్గంలో 56 వ వార్డు ప్రాంతం దుర్గా నగర్, పల్లి వీధి, తోటవీధిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా రమణి కుమారి మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో ఆనంద్ కుమార్ కు అలాగే ఎంపీగా పోటీ చేయుచున్న బొత్స ఝాన్సీ లక్ష్మికి మద్దతు తెలుపుతూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఈ ప్రాంత ప్రజలను ఆమె కోరారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర, పార్లమెంటు, సిటీ నాయకులు, సీనియర్ నాయకులు, వార్డు అధ్యక్షులు, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ మరియు డైరెక్టర్, అనుబంధ సంఘాల అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుల్లెట్ పై అంబటి హెూరు, వైసిపి క్యాడర్ లో జోష్


- గత మెజారిటీకి ఒక్క ఓటు తగ్గినా
- నాది నైతిక పరాజయమే
- విశ్వాస పాత్రులు,విశ్వాస ఘాతకుల మధ్య బ్యాలెట్ పోరు
- జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు





**అక్షర విజేత,పల్నాడు బ్యూరో:** 2019 ఎన్నికల్లో నియోజకవర్గంలో 20,876 ఓట్ల మెజారిటీతో గెలుపొందానని,ఈసారి ఎన్నికల్లో ఈ మెజార్టీ కన్నా ఒక్క ఓటు తగ్గినా నాది నైతిక పరాజయంగానే భావిస్తానని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. ఏప్రిల్ 24 వైఎస్ఆర్ సిపి నియోజకవర్గ అభ్యర్థిగా మూడోసారి నామినేషన్ దాఖలు చేయనున్నారు.ఈ సందర్భంగా సత్తెనపల్లి నియోజకవర్గంలో బుల్లెట్ పై సన్నద్ధ యాత్రను నిర్వహించారు. సత్తెనపల్లి, రాజుపాలెం, నకరికల్లు, చీమలమర్రి, గోళ్ళపాడు, ఇరుకుపాలెం గ్రామాల మీదుగా సత్తెనపల్లి చేరుకున్నారు.బైక్ ర్యాలీ అనంతరం కార్యాలయంలో మీడియాతో అంబటి మాట్లాడుతూ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం రోడ్ షో నిర్వహించిన తర్వాత మా కాన్ఫిడెన్స్‌హౌలెవెల్ పెరిగిందన్నారు.సిఎం వచ్చినప్పుడు జన సునామీ కనిపించిందన్నారు. ఆ విశ్వాసంతోనే ఏప్రిల్ 24 న నిర్వహించనున్న నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.బైక్ ర్యాలీకి ఊహించని రీతిలో విశేష జన స్పందన లభించిందన్నారు. స్వచ్ఛందంగా కార్యకర్తలు ద్విచక్ర వాహనాలతో మా వెన్నంటి నిలిచి, అండగా నిలబడటం స్పూర్తిదాయకమన్నారు.నియోజకవర్గంలో అధికారం కోసం, అవసరాల కోసం పార్టీలు మారిన వాళ్ళకు,పార్టీని నమ్ముకున్న వారికి మధ్య జరుగుతున్న బ్యాలెట్ పోరన్నారు.సత్తెనపల్లి నియోజకవర్గంలో అంబటి పై, నర్సారావుపేట పార్లమెంటులో అనిల్ కుమార్ యాదవుల పై పోటీ చేస్తున్న వారు ఎవరో మీకు తెలుసన్నారు. విశ్వాస పాత్రులను గెలిపించి, విశ్వాస ఘాతకులను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కూటమిగా ఏర్పడి వస్తున్న ప్రతిపక్ష పార్టీలకు జగన్ సింగల్ గానే వచ్చి 175 నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నారన్నారు. ఒక ఛానల్లో ఇంటర్వ్యూలో నేను మాట్లాడిన మాటలను ప్రతిపక్ష నాయకులు వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికలకు ఈ ఐదేళ్ల నియోజవర్గంలో నా పరిపాలనకు రెఫరండంగా భావిస్తున్నానని అంబటి స్పష్టం చేశారు. ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా నాయకురాలు డాక్టర్ గీతా హాసంతి, పూర్వ గ్రంథాలయాల చైర్మన్ చిట్టా విజయభాస్కర్ రెడ్డి , జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్ ,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అక్షర విజేత మైలవరం, గొల్లపూడి ప్రతినిధి** జి.కొండూరు మండలం చిననందిగామ గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పసుపు కండువాలు కప్పి మైలవరం తెలుగుదేశం పార్టీ కూటమి అభివృద్ధి,స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సాదరంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ సీనియర్ నాయకులు ధనేకుల సాంబశివరావు (బుల్లిబాబు), మాజీ సర్పంచి ఉప్పు నాగమల్లేశ్వరరావు (నాగరాజు) ఆధ్వర్యంలో వారంతా తెలుగుదేశం పార్టీలో చేరారు.టీడీపీలో చేరిన వారిలో మాజీ ఎంపీటీసీ సభ్యులు ఉప్పు మధు , మాజీ సొసైటీ అధ్యక్షులు వల్లూరి విఠల్ రావు , మాజీ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పొన్నగంటి వెంకట సాంబశివరావు, వల్లూరు సత్య ప్రసాద్, ఉప్పు సతీష్, పొన్నగంటి బాబురావు , నక్కా నర్సింహారావు, మునగంటి ఉమామహేశ్వరరావు, రాయల హరి, ఉన్నారు. ఎస్సీ కమ్యూనిటీకి చెందిన 10 కుంటుంబాలు కూడా తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు.

## ఓటర్లకు భరోసా కల్పిస్తూ పోలీసుల కవాతు



**అక్షర విజేత,రెంటచింతల:** రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రజల భద్రతకు మేమున్నామని భరోసా కల్పించేందుకు, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు కవాతు నిర్వహిస్తున్నారు. గురువారం సాయంత్రం మండలంలోని రెంటాల, మంచికల్లు, మిట్టగుడిపాడు, పాల్వాయి, తుమ్మకోట గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు.రానున్న ఎన్నికల్లో ప్రతి ఓటరూ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన తన ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా వినియోగించుకునేలా భద్రత,భరోసా ఉంటుందని తెలియజేస్తూ ఆత్మస్థైర్యాన్ని కల్పించేందుకు కేంద్ర బలగాలతో ఆయా గ్రామాల్లో కవాతు నిర్వహించడం జరిగిందని స్థానిక ఎస్సై నారాయణరెడ్డి తెలిపారు.ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని సందేశం ఇచ్చేందుకై గ్రామాల్లో పోలీసులు కవాతు చేపట్టినట్లు గురజాల డీఎస్పీ పల్లపురాజు పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలు ఎవరూ ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఎన్నికల నియమావళిని అనుసరించాలని,చట్ట విరుద్ధమైన కార్యకలాపాలు దృష్టికి వస్తే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. కవాతులో కారంపూడి సిఐ చినమల్లయ్య,40 కేంద్ర సాయుధ బలగాలు, 60 జిల్లా పోలీసు దళాలు పాల్గొన్నాయి.

## ఆదివాసీలపై, విప్లవకారులపై దండకారణ్యంలో జరుగుతున్న నరమేధాన్ని ఖండించండి



**అక్షర విజేత,పల్నాడు బ్యూరో:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సాయుధ బలగాలతో ఎన్నికల పేరుతో దండకారణ్యాన్ని, అడవులను అణువు అణువున జల్లెడ పడుతూ అడవులనే కేంద్ర సాయుధ బలగాలుగా ఏర్పాటు చేసుకొని నక్సలైట్స్ ఏరివేతే లక్ష్యంగా పనిచేస్తూ గత మూడున్నర నెలల కాలంలో 72 మంది అమాయక ఆదివాసీ ప్రజలను పొట్టన పెట్టుకున్నారని పిడిఎం రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాసరావు, ఎం సిపిఐ జిల్లా అధ్యక్షుడు కృష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి కృష్ణా నాయక్ ఆరోపించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ దండకారణ్యంలో ఉన్న అపారమైన ముడిసరుకు, నిధి నిక్షేపాలు, రంగురాళ్లు, మైనింగ్ లను దోపిడీ చేసేందుకు అంబానీ, ఆదాని, టాటా, బిర్లా ,జిందాల్ లాంటి విదేశీ కార్పొరేట్ కంపెనీలకు గుత్తా పెట్టుబడిదారులకు అడవులను అప్పజెప్పాలని ఈ భయంకర బూటకపు ఎన్కౌంటర్లకు బిజెపి ప్రభుత్వం కోరుకుంటుందన్నారు. ఖనిజ సంపద కొల్లగొట్టడానికి ఎంతటి మారణ హెూమానికైనా వెనుకాడని, పాలకవర్గాలు ఆదాని, అంబానీ లాంటి కార్పోరేట్ వర్గాల కోసం దేశ పౌరులైన ఆదివాసీలపై యుద్ధం పేరుతో వైమానిక దాడులు చేస్తూ సైనిక బలగాలను ఉపయోగించడం దేశభక్తిగా మారుస్తుంది. దేశ వనరుల రక్షణ కోసం, దేశ ప్రజల స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సమానత్వం కోసం ఉద్యమించడం నేటి పాలకులకు దేశద్రోహంల అనిపిస్తుంది.ఈ మారణ హెూమాన్ని వెంటనే నిలిపివేయాలని, అడవులలో ఉన్న కేంద్ర రాష్ట్ర స్థాయిలో బలగాలను వెనక్కి పంపాలని, అక్కడ శాంతిని నెలకొల్పాలని, బూటకపు ఎన్కౌంటర్లను నిలిపి మావోయిస్టులతో ప్రభుత్వం చర్చలు జరపాలని, లేని పక్షంలో తీవ్రమైన ప్రజా ప్రతిఘటన ఈ దళారి దోపిడి పాలక పార్టీలు కార్పొరేట్ కంపెనీలు ఎదుర్కొనవలసి ఉంటుందని హెచ్చరిస్తూ ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఈ దండకారణ్యకాండను ఖండించాలని కోరుచున్నాము అన్నారు.

## ప్రజలందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

– పల్నాడు జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్




**అక్షర విజేత,పల్నాడు బ్యూరో:** పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పల్నాడు జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఏసుపోగు యోబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని కోరారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు బొంత మరియరాణి మాట్లాడుతూ రకరకాల పార్టీల వారు ప్రజల వద్దకు వచ్చి అలివిగాని హామీలు ఇస్తారని, వాటిని నమ్మొద్దని, వాళ్ళు ఇచ్చే ఓటుకు నోటును తిరస్కరించాలని కోరారు.

ఎవరైతే ప్రజా సంక్షేమం కోసం,ప్రజల కోసం పాటుపడతారో అటువంటి వారిని ఎన్నుకోవాలని సూచించారు.ముందు తరాల భవిష్యత్తు కోసం పనిచేస్తున్న నాయకులను ఎన్నుకోవాలని,ఈ విషయంలో ప్రజలందరూ విజ్ఞతగా ఆలోచించి,రాజ్యాంగం కల్పించిన మన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలి ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా నేషనల్ రైట్స్ కౌన్సిల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏసుపోగు యోబు,పల్నాడు జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి షైక్. సైదాభి,ఉపాధ్యక్షురాలు జి.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కొర్లయ్యపేటలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ఎన్నికల ప్రచారం



**అక్షరవిజేత,పాయకరావుపేట:**
మండలంలోని పాల్మెన్ పేట పంచాయతీ, కొర్లయ్య పేటలో గురువారం ఎన్ డి ఎ కూటమి నాయకులు, కార్యకర్తలు జోరుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనితకు సైకిల్ గుర్తుపైన, ఎంపి అభ్యర్థి చింతకుంట మునుస్వామి రమేష్ (సిఎం రమేష్) లకు కమలం గుర్తుపైన వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. బొందు కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు పెద్దిరెడ్డి చిట్టిబాబు, టిడిపి మత్స్యకార యువ నాయకులు మైలపల్లి అశోక్ చక్రవర్తి, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు యగదాసు నానాజీ, జనసేన పార్టీ వీర మహిళలు నారపురెడ్డి పద్మావతి, మానవెల్లి మహాలక్ష్మి , పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల రాంబాబు, మోష , సతీష్ , వెంకటేష్ , కృష్ణ , రాజు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మను గెలిపించాలని అనిత కుమారుడు నిఖిల్ ఎన్నికల ప్రచారం



**అక్షరవిజేత,పాయకరావుపేట:**
అమ్మను గెలిపించాలని కోరుతూ పాయకరావుపేట నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనిత కుమారుడు నిఖిల్ పట్టణంలోని శ్రీ పాండురంగ స్వామి ఆలయం వద్ద నుండి ఏటి ఒడ్డు వీధి నుండి 7 వ వార్డులో గురువారం కూటమి నాయకులు, కార్యకర్తలతో కలసి జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనితకు సైకిల్ గుర్తుపైన, ఎంపి అభ్యర్థి చింతకుంట మునుస్వామి రమేష్ (సిఎం రమేష్) కు కమలం గుర్తుపైన వేసి ఇద్దరినీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి అభ్యర్థి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు ఆధ్వర్యంలో వంగలపూడి అనిత కుమారుడు నిఖిల్ సారధ్యంలో పాయకరావుపేట టౌన్ అధ్యక్షులు పెదిరెడ్డి శ్రీను సమక్షంలో ఈ ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బొందు కాశీ విశ్వనాథ్, పల్లా విలియం కేరి, చింతకాయల రాంబాబు, జూరెడ్డి ప్రసాద్ , మల్లపురెడ్డి రమాకుమారి, మల్లిపెద్ది వెంకటరమణ, గొర్రెల రాజబాబు, యాళ్ల వరహాలు, మజ్జూరి నారాయణరావు, పిన్నింటి సూరిబాబు, మహాలక్ష్మి , పెదిరెడ్డి పండు, లెక్కల గోవిందు, చిరుకూరి పేర్రాజు, వేములపూడి అప్పారావు, కశింకోట సత్తిబాబు, గుల్ల నాగరాజు, ముంజులూరు దుర్గాప్రసాద్, బోడపాటి శ్రీను, వినోద్ , దొంగల శ్రీనివాస్, సూరా సుబ్రహ్మణ్యం, భీమిరెడ్డి బాబ్జి, రత్నకుమార్, బంగారి రాజు, రాజాన ఆది, ఎల్లపు సతీష్ , గీసాల పద్మావతి, జల్లి విజయ్, చల్లపల్లి రమేష్, ఆచంట దొర, తాటిపాక లోవరాజు, బి ఎస్ నారాయణ, పల్లా ప్రసాద్, శివలంక నాగమల్లి, చౌదరి, బంగారు లక్ష్మణ్, మహేష్ , శ్రీను, శివ, అనసూరి లక్ష్మి, కుంచె ప్రసాద్, సాధు శ్రీను, వీరబాబు, కువల కుమార్ , శివాజీ, మోషే, కంకటి సత్తిబాబు, పెద్దిరెడ్డి ఈశ్వరరావు, కొప్పుల సూరిబాబు, వల్ల భాస్కర్, అల్లు ముసలి తదితరులు పాల్గొన్నారు.

## వేమవరంలో ఘనంగా శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ తొలి వార్షికోత్సవ వేడుకలు



**అక్షరవిజేత,పాయకరావుపేట:**
తొండంగి మండలం, వేమవరంలో గురువారం శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ తొలి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానకి సప్తగిరి హేచరీస్ అధినేత సత్తి సూర్యనారాయణ రెడ్డి (పెదబాబు) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిభిరంలో 102 మంది పాల్గొని రక్తదానం చేశారు. ఈ సంధర్భంగా శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ అధినేత నేమాల శ్రీనివాసరావు (ఎన్ ఎస్ ఆర్) మాట్లాడుతూ... పెద్ద సంఖ్యలో యువత స్వచ్ఛంధగా వచ్చి రక్తదానం చేయడం తనకు ఎంతగానో సంతోషం కలిగించిందని అన్నారు. తన పుట్టినరోజు సంధర్భంగా ఏ ఒక్కరూ రక్తం అందక చనిపోకూడదనే మంచి ఉద్దేశంతో శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ ను ప్రారంభించామన్నారు. కష్టంలో ఉన్నవారికి ఎల్లప్పుడూ శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ తోడుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువసేన సతీష్ , అనేక స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు

## నామినేషన్ దాఖలు చేసిన తిరువూరు వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు



**అక్షర విజేత, కృష్ణా జిల్లా బ్యూరో:**
ఎన్.టి.అర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ వై ఎన్ ఆర్సీపీ అభ్యర్థిగా నల్లగట్ల స్వామిదాసు గురువారం అర్.డి. వో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. తిరువూరు పట్టణ బైపాస్ రోడ్ అయ్యప్ప స్వామి దేవాలయం దగ్గర నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పార్టీ ఆఫీస్ నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు వైసీపీ నాయకులతో భారీ కార్ల ర్యాలీతో వెళ్ళారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ పూనూరు గౌతమ్ రెడ్డి, సీనియర్ నాయకులు మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి తిరువూరు నియోజకవర్గ నాలుగు మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు. పాల్గొన్నారు. అనంతరం గంపలగూడెం మండలం నెమలి శ్రీ వేణుగోపాల స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామి దాసు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం లో వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కావూరి శశిరేఖ, వినయ్ కుమార్,మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గొల్లపూడి లో సర్నాల ఎన్నికల ప్రచారం

**అక్షర విజేత మైలవరంఅని గొల్లపూడి ప్రతినిధి**
విజయవాడ రూరల్, గొల్లపూడి, సారాయి కొట్టు సెంటర్ నందు ఎన్నికల ప్రచారంలో భాగంగా మైలవరం నియోజవర్గ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి అభ్యర్థి సర్నాల పర్యటించారు.ప్రతి గడపకు వెళుతూ, ప్రతి ఒక్కరినీ అప్యాయంగా పలకరిస్తూ, వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ, జగన్ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి ని ప్రతి ఒక్కరికీ వివరిస్తూ, ప్రజల్లో ముందుకు సాగారు. ఇలాంటి అభివృద్ధి , సంక్షేమం కొనసాగాలంటే ఎమ్మెల్యే గా సర్నాల తిరుపతిరావు అను నేను,ఎంపీ అభ్యర్థి కేశినేని నాని గెలవాలని, అందుకు మీ సహాయ



సహకారాలు ఓటు రూపంలో ఫ్యాన్ గుర్తు కు వేసి అఖండ విజయం చేకూర్చవలసింది గా కోరారు.ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, పార్టీ పెద్దలు వివిధ హోదాలో ఉన్న వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యం..

- వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే
- అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు
- చిలకలూరిపేట మండలం రాజాపేట, గోపాళంవారిపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం
- అడుగుడున హారతులు..స్వాగత సత్కారాలు
- గడపగడపకు వెళ్లి పలకరింపు..జగనన్నకు మద్దతు నివాలని పిలుపు
- ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థన

**అక్షర విజేత రాజాపేట:**
మీ ఇంట్లో మంచి జరిగితేనే ఓటు వేయండి అని చెప్పే ధైర్యం దేశ రాజకీయాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తప్ప మరెవ్వరికీ లేదని వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు తెలియజేశారు. చిలకలూరిపేట మండలం రాజాపేట, గోపాళంవారిపాలెం గ్రామాల్లో గురువారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెండుగ్రామాల్లోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో భారీర్యాలీ నిర్వహించారు. గ్రామల్లోని ప్రజల సమస్యల్ని తెలుసుకున్నారు. గత ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో గ్రామాల్లో వివిధ అభివృద్ధి, నవరత్న సంక్షేమ పథకాల ద్వారా జరిగిన లబ్ది వివరాలను ప్రజలకు వివరించారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి ప్రచార విజయరథంపై ఎక్కి రోడ్‌షో నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో సభను నిర్వహించారు. ఆయా సభలలో ప్రజల నుద్దేశించి కావటి మాట్లాడుతూ రాష్ట్ర అభివద్ధి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్నను చూసి ఎంతో మంది టీడీపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయా పార్టీలను వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారన్నారు. గత ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో రెండు గామాల్లో జరిగిన పలు అభివద్ధి సంక్షేమ పథకాల లబ్ధి వివరాలను ప్రజలకు వివరించారు.



వేం 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో య్రప్రజాశ్రేయస్సే లక్ష్యంగా ధర్మం పక్షాన నిలిచిన వైయస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తారో...అబద్ధాల టీడీపీ కూటమికి ఓటు వేస్తారో ప్రజలే నిర్ణయించు కోవాలని కోరారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ విప్లవం నడుస్తోందని, ఆ సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగించుకోవాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పి అనిల్‌కుమార్ యాదవ్‌ని గెలిపించాలని ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది

## సివిల్స్ చిట్టి రాజుకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి అభినందనలు..



**అక్షరవిజేత,భీమవరం:**
2024 వ సంవత్సరం సివిల్స్ ఫలితాల్లోజాతీయ స్థాయిలో 833 వ ర్యాంకు సాధించిన
ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు కుమారుడు కొయ్యే చిట్టిరాజును రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అభినందించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతుచిట్టిరాజు సాధించిన విజయం దేశానికి రాష్ట్రానికి నియోజకవర్గానికి గర్వకారణమని అన్నారు. ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో పట్టుదల, కృషితో చిట్టి రాజు సివిల్స్ లో మంచి ర్యాంకును సాధించి తల్లిదండ్రులకు, భీమవరం ప్రజలకు , దేశ రాష్ట్ర ప్రజలకు గర్వకారణంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో తోట భోగయ్య, కామన నాగేశ్వరరావు, కోడె యుగంధర్ విజయలక్ష్మి, ఏ ఎస్ రాజు, నల్లం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏతోనే అభివృద్ధి...

**– తోట సీతారామలక్ష్మి.**

**అక్షరవిజేత,భీమవరం:**
భీమవరం పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు ఉపాధ్యక్షుడు లంకి చిన్ని సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ మిర్తిపాటి గున్నేశ్వరరావు ఆధ్వర్యంలో వైసిపి నుండి 30 మంది యువకులు టిడిపిలో చేరారు. వైసీపీ నాయకుడు బండిరెడ్డి వెంకన్న తన మిత్రబృందంతో టిడిపిలో చేరగా వారికి జిల్లా పార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈసందర్భంగా తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ గతంలో టిడిపి నుండి వైసీపీకి వెళ్లిన వారు జగన్ రాక్షస అవినీతి పాలనతో విసుకు చెంది టిడిపిలోకి వస్తున్నారని పార్టీలో చేరిన వారంతా నరసాపురం పార్లమెంట్లోని టిడిపి,బిజెపి, జనసేనపార్టీల అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ఎన్డీఏ కూటమితోనే దేశ,రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో భీమవరం పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు టిడిపి నాయకులు కొండ్రు శ్రీనివాస్ లంకి చిన్ని చల్లబోయిన గోవింద్ మిర్తిపాటి గున్నేశ్వరరావు కొరిపల్లి శ్రీనివాస్ చౌదరి నక్క బాపన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారి ఆలయం ముందు కర్ణాటక భక్తుడి ఓవరాక్షన్.. ఆమె ఫోటోతో అత్యుత్సాహం!



తిరుమల శ్రీవారి ఆలయం ముందు కర్ణాటకకు చెందిన ఓ భక్తుడు ఓవరాక్షన్ చేశాడు. బెంగళూరుకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అత్యుత్సాహం ప్రదర్శించాడు. కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ నేత సౌమ్యా రెడ్డి ఫోటోతో శ్రీవారి ఆలయం ముందు హల్చల్ చేశాడు. సౌమ్యా ఫోటోను కాంగ్రెస్ కార్యకర్త బాహాటంగా చూపించాడు. తిరుమలలో పార్టీ, రాజకీయ నేతల ఫోటోలను తీసుకెళ్లరాదనే నియమం ఉంది. అయితే ఆ నియమాన్ని తుంగలో తొక్కిన కర్ణాటక యువకుడు.. ఆలయం ముందు అత్యుత్సాహం ప్రదర్శించాడు.

# ముఖ్యమంత్రి పై జరిగిన దాడి కేసులో నిందితుడు అరెస్ట్

**అక్షర విజేత, కృష్ణా జిల్లా బ్యూరో:** సంచలనం సృష్టించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై దాడి కేసులో నిందితుడ్ని అరెస్ట్ చేసినట్లు విజయవాడ పోలీసు కమిషనర్ కార్యాలయం ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. వివరాల్లోకి వెళితే..విజయవాడ అజిత్ సింగ్ నగర్ మాకినేని బసవపున్నయ స్టేడియం వద్ద గల వివేకానంద పాఠశాల సమీపంలో "మేమంతా సిద్ధం" రోడ్ షో లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిపై దాడి జరిగిన సంగతి విదితమే. సదరు సంఘటనపై పశ్చిమ నియోజికవర్గ ఎం.ఎల్.ఏ. వెలంపల్లి శ్రీనివాస్ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా అజిత్ సింగ్ నగర్ పోలీసు స్టేషన్ నందు 307 ఐ .పి.సి సెక్షన్ క్రింద కేసును నమోదు చేశారు. దీనికి సంబంధించి నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా, డి.సి.పి. నేతృత్వంలో ఇద్దరు అడిషనల్ డి.సి.పి.లతో ఎనిమిది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తును చేశారు.ఈ బృందాలు సి.సి.టి.వి.ఫూటేజ్, సెల్ ఫోన్ రికార్డింగ్ అనాలసిస్, అనుమానితుల విచారణ, టవర్ డంప్ అనాలసిస్, ప్రత్యక్ష సాక్షుల స్టేట్ మెంట్స్ రికార్డింగ్ చేసినారు. క్లూస్ టీం బృందాలు మరియు "నిఘా" బృందాలు సేకరించిన ఆధారాలు ఆధారంగాను మరియు సుమారు 50 సి.సి.టి.వి.ఫూటేజ్ లను విశ్లేషించడం జరిగింది. సుమారు 100 మంది అనుమానితులను మరియు ప్రత్యక్ష సాక్షులను సమగ్రంగా విచారించి అతితక్కువ సమయంలో సంచలనాత్మకమైన కేసును ఛేదించారు. సంఘటనా స్థలంలో గల సి.సి.ఫూటేజ్ లు మరియు ప్రత్యక్ష సాక్షుల చెప్పిన విలువైన సమాచారం ఆధారంగా దీనిలో నిందితుడుగా గుర్తింపబడిన వేముల దుర్గారావు కుమారుడు సతీష్ కుమార్ అలియాస్ సత్తి (19 సం.) వడ్డెర కాలని, అజిత్ సింగ్ నగర్ కు చెందినవాడు. అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిదిలోని వడ్డెర కాలని నందు నివసిస్తూ భవననిర్మాణ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనిని అదుపులోనికి తీసుకుని విచారించగా సి.ఎం రోడ్ షో జరుగుతున్న రోజు వేముల సతీష్ కుమార్ వివేకానంద పాఠశాల వద్దకు వచ్చి అక్కడ కాంక్రీట్ రాయితో సి.ఎం.పై దాడి చేయడం జరిగిందని తెలిపారు. ప్రత్యక్షసాక్షులు పోలీసులకు అందించిన విలువైన సమాచారం మేరకు మరియు సి.సి.ఫూటేజ్ లలోని రికార్డింగ్స్ ఆధారంగా చేసుకుని నిందితుడుని అదుపులోనికి తీసుకుని సంచాలనాత్మకమైన కేసును ఛేదించారు.

గురువారం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పై దాడి చేసిన వేముల సతీష్ కుమార్ ను అరెస్ట్ చేసి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ న్యాయస్థానం నందు ప్రవేశ పెట్టగా గౌరవ జడ్జ్ నిందితునికి 14 రోజులు జుడిషియల్ రిమాండ్ విధించినట్లు పోలీసు కమిషనర్ కార్యాలయం వారు తెలిపారు.

## మహారాణి పార్లర్ ప్రారంభించిన కేకే రాజు



**అక్షర విజేత విశాఖ బ్యూరో:** విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధి 80 అడుగుల రోడ్డులో గల మహారాణి పార్లర్ ను నూతనంగా ఉత్తర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు చేతుల మీదగా గురువారం ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో 403 వ వార్డు కార్పొరేటర్ పి ఉషశ్రీ, ఎం సునీల్, పార్లర్ యాజమాన్యం సిబ్బంది పాల్గొన్నారు.

## మండుటెండలో టి.డి.పి అభ్యర్థి కొలికిపూడు ప్రచారం



**అక్షర విజేత, విస్సన్నపేట** విస్సన్నపేట పట్టణంలో మండుటెండను లెక్కచేయకుండా తిరువూరు టి.డి.పి అభ్యర్థి కొలికిపూడి శ్రీనివాసరావు గురువారం ఇంటింటికి తిరిగి ప్రచారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ సైకిల్ గుర్తు పైన ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి సీనియర్ నాయకులు నెక్కలపు శ్రీనివానరావు(డాబా శ్రీను),మర్రిబోయిన వెంకటేశ్వర రావు, కంభంపాటి బద్రి, వైభవ్ నాగేశ్వరరావు, లలిత సూపర్ మార్కెట్ రామకృష్ణ, నాదెళ్ళ నాగమణి,మేశపాం రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## కేకే రాజుకు మద్దతు తెలిపిన బిఆర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ సభ్యులు



**అక్షర విజేత విశాఖ బ్యూరో:** విశాఖ ఉత్తర నియోజకవర్గం నుండి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న కేకే రాజుకు రామా టాకీస్ సమీపంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ సభ్యులు ఆయనను కలిసి తమ మద్దతును తెలిపారు, కార్యక్రమంలో అంబేద్కర్ భవన్ ప్రెసిడెంట్ జే వెంకట ప్రభాకర్, జాయింట్ సెక్రెటరీ జే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చినదొడ్డిగల్లులో జనసేనలోకి 20 కుటుంబాలు చేరిక

**పార్టీ మారిన శ్రేణులకు కండువాలు కప్పి జనసేనలోకి ఆహ్వానించిన అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి గెడ్డం బుజ్జి**



**అక్షర విజేత నక్కపల్లి :** పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో మండలంలోని చిన్నదొడ్డిగల్లు గ్రామం నుండి 20 కుటుంబాలు గురువారం జనసేన పార్టీలో చేరారు. ఆ గ్రామంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు వెలగా సుధాకర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ మేరకు జనసేన పార్టీలోకి చేరిన కార్యకర్తలకు ఆపార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు వెలగా సుధాకర్ రావు, మండల కార్యదర్శి తుమ్మల శ్యామ్ కిషోర్,యూత్ ప్రెసిడెంట్ వీరబాబు,గ్రామ శాఖ అధ్యక్షులు తూము రాజబాబు, గ్రామ ఉపాధ్యక్షులు శరణపు ఆదిబాబు సహా పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ఆనంద్ బాబు తొలి ప్రాధాన్యం ఆడారి మాలతి



**అక్షర విజేత గోపాలపట్నం:** ప్రజా సంక్షేమానికె ఆడారి ఆనంద్ తొలి ప్రాధాన్యమని ఆయన సతీమణి మాలతి అన్నారు, గురువారం 56వ వార్డు ఇంచార్జ్ ఆడారి శ్రీను ఆధ్వర్యంలో దుర్గా నగర్, పల్లి వీధి, తోటవీధి ప్రాంతాలలో పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పరిశీలకులు పేడాడ రమణి కుమారితో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు, స్థానిక ప్రజలతో ముచ్చటించిన ఆమె మాట్లాడుతూ అభివృద్ధికి ఓటేయాలని ఆనంద్ కుమార్ ను గెలిపించాలని వార్డు ప్రజలను ఆమె కోరారు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమంతో పాటు ఆడారి ఆనంద్ కుమార్ తన సొంత నిధులతో నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నారని, ఎటువంటి పదవి లేకుండానే ఇంత అభివృద్ధి చేసిన ఆడారిని శాసనసభ్యులుగా ఎన్నుకుంటే మరెంతో అభివృద్ధి నియోజకవర్గం లో జరుగుతుందని ఆమె అన్నారు, ఈ సారి ఆడారి ఆనంద్ బాబుకి అవకాశం ఇవ్వాలని ఆమె వార్డు ప్రజలను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్వతమ్మ గుడివద్ద ప్రత్యేక పూజలు



**అక్షర విజేత యడ్లపాడు** తెలుగుదేశం పార్టీ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు గురువారం యడ్లపాడు మండలం బోయపాలెంలోని పార్వతి అమ్మవారి దేవస్థానం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. నరసరావు పేటలో నామినేషన్ వేయటానికి వెళుతున్న సందర్భంగా ముందుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గానికి ముఖ ద్వారంగా ఉన్న బోయపాలెంలో లావుకు అపూర్వ స్వాగతం లభించింది. పూజ అనంతరం భారీ ర్యాలీతో నరసరావుపేటకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి గోనుగుంట్ల శివ, వలేటి హిమవంతరావు, తేళ్ల సుధీర్, నాగబైరు శ్రీరామ మూర్తి తదితరులున్నారు..

## తమ్ముడిని గెలిపిస్తే అభివృద్ధికి డోకా లేదు పిల్ల రమాకుమారి

**అక్షర విజేత గోపాలపట్నం::** విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న తమ్ముడు ఆడారి ఆనంద్ కుమార్ ని గెలిపిస్తే మీ నియోజకవర్గం అభివృద్ధికి డోకా లేదని ఆనంద్ కుమార్ సోదరి ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్లా రమాకుమారి హామీ ఇచ్చారు, గురువారం రానున్న సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా 59 వ వార్డు కార్పొరేటర్ సురేష్, వార్డు అధ్యక్షులు రేవల్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో రమా కుమారి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు, వార్డు పరిధి హిమాచల్ నగర్, మసీద్ సెంటర్, కొండవాలు ప్రాంతాలలో ప్రచారం చేపట్టిన రమా కుమారికి స్థానిక ప్రజలు పూలమాలతోనూ, కర్పూర హారతులతోనూ బ్రహ్మరథం పట్టారు, రమా కుమారి ఇంటింటికి తిరిగి ప్రజలకు కరపత్రాలను పంచిపెట్టారు, ఒక్కసారి తన సోదరుడు ఆనంద్ కుమార్ కు ఈ సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె ప్రజలను అభ్యర్థించారు.

ఆనంద్ గెలుపు అభివృద్ధికి మలుపు అని ఆనందు గెలుపు వల్ల మీ వార్డుతో పాటు నియోజకవర్గం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని ఆమె తెలిపారు, ఆనంద్ కుమార్ కు పదవి డబ్బులు వ్యామోహం లేదని ప్రజాసేవ ధ్యేయంగా ఎమ్మెల్యేగా పోటీ చేయుచున్నారని ఆమె అన్నారు.

ఈ కార్యక్రమంలో 59 వ వార్డు వైసిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ శారద పీఠం స్వామివారి ఆశీర్వాదం తీసుకున్న కేకే రాజు




**అక్షర విజేత పెందుర్తి:** విశాఖ ఉత్తర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న కేకే రాజు గురువారం శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానంద సరస్వతి స్వామీజీ ని దర్శించి ఆయన ఆశీర్వాదాన్ని తీసుకున్నారు, ముందుగా శారద మాతకు ప్రత్యేక పూజలు చేశారు.

## ఘనంగా పల్నాటి స్వాతంత్ర్య ఉద్యమ వీరుడు కన్నెగంటి జయంతి వేడుకలు



**అక్షర విజేత,రెంటచింతల:** తెల్ల దొరల గుండెల్లో భయం పుట్టించిన తొలి తరపు విప్లవ యోధుడు,తెలుగు పౌరుషానికి ప్రతీక, ఆంగ్లేయులు పాలిట సింహస్వప్నం, స్వాతంత్ర్య సమరయోధుడు కన్నెగంటి హనుమంతు 139 వ జయంతి వేడుకలను మండల కేంద్రమైన రెంటచింతలలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గిరిజన పాఠశాల ప్రాంగణంలో ప్రిన్సిపల్ మోహన్ అధ్యక్షతన నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న వ్యక్తులు స్వాతంత్ర సమరయోధుడు కన్నెగంటి హనుమంతు త్యాగనిరతిని శ్లాఘించారు.పల్నాటి ప్రజల్లో పరపాలనకు వ్యతిరేకంగా ఉద్యమ స్ఫూర్తిని నింపి, పుల్లరి ఉద్యమానికి వెన్నుముకగా నిలిచిన కన్నెగంటి హనుమంతు జీవితం స్ఫూర్తి దాయకమన్నారు.1921- 22 లో బ్రిటిష్ వారికి హనుమంతు పేరు సింహ స్వప్నమైందన్నారు."కన్నెగంటి హనుమంతు కోర మీసం దువ్వి.. పల్నాటి ప్రజలచే పన్నులెగ గొట్టించె".. "మిణిగురులు లేచె బెదరవు శౌరాగ్నిశిఖలు మాంచాలపురిన్ హనుమంతుడన వీరుడు.. తెల్ల దొరల నెదరించన్".. అంటూ గుర్రం జాషువా వంటి కవులు కన్నెగంటి హనుమంతు పోరాటాన్ని తమ కవితల్లో ప్రశంసించారని గుర్తు చేశారు. నిష్కలంక దేశభక్తుడైన కన్నెగంటి హనుమంతు పుల్లరి పన్ను తొలగించాలని ఉద్యమం చేసి బ్రిటిష్ వారి చేతిలో వీరమరణం పొంది అమరుడై పల్నాటి ప్రజల హృదయాల్లో ఆరాధ్యుడుగా నిలిచారన్నారు. కార్యక్రమంలో విద్యావేత్త నారాయణపురం శ్రీనివాసరావు, నాళం చినబాబు, పల్లెర్ల భారతి, కేశవరెడ్డి,ఆకుల నరసింహారావు, గాదె లూర్ధుమర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడే కేకే రాజు నామినేషన్



**అక్షర విజేత విశాఖ బ్యూరో:** విశాఖ ఉత్తర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న కేకే రాజు ఈరోజు తన నామినేషన్ వేయనున్నారు, ముందుగా నియోజకవర్గంలో ఉదయం 8 గంటలకు ఎం జి జి ఓ ఎస్ కాలనీలో గల వైభవ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం అనంతరం ర్యాలీగా బాలయ్య శాస్త్రి లేఔట్ లో గల ఉత్తర నియోజకవర్గం వైసీపీ కార్యాలయం వరకు వెళ్లి 9.30 నిమిషాలకు కార్యాలయం నుండి భారీ ర్యాలీగా బయలుదేరి నడుచుకుంటూ సీతమ్మధార ఎమ్మార్వో ఆఫీస్ వరకు వెళ్లి నామినేషన్ వేయనున్నారు.

## అట్టహాసంగా శ్రీ కృష్ణ దేవరాయల నామినేషన్

**అక్షర విజేత,పల్నాడు బ్యూరో:** పల్నాడుజిల్లా,నర్సరావుపేట పార్లమెంట్ స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణ దేవరాయలు.జిల్లా ఎన్నికల అధికారి,పార్లమెంటు రిటర్నింగ్ అధికారి కలెక్టరు లోతేటి శివశంకర్ కి రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అందజేసినారు. ఎన్నికల సిబ్బంది నామినేషన్ను క్షుణ్ణంగా పరిశీలించిన పిదప నామినేషన్ స్వీకరించిన రిటర్నింగ్ అధికారి.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా నలుమూలల నుండి తరలి వచ్చిన అశేష జనవాహిని మద్య ర్యాలీ గా బయలుదేరిన లావు శ్రీకృష్ణ. ఈ సందర్భంగా నరసరావుపేట పట్టణము అంతా పసుపు జన సమూహాంతో నిండిపోయింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి,గురజాల టిడిపి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు,టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఫ్యాను గుర్తుకు ఓటు వేస్తే.. రేపటి సంక్షేమానికి ఓటు వేసినట్లే

- వైఎస్సార్సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు
- పట్టణంలోని ఆరో వార్డులో ఎన్నికల ప్రచారం
- వీధివీధుల్లో ఘనస్వాగతం..మహిళలు హారతులు
- పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాలతో సత్కారాలు



**అక్షర విజేత చిలకలూరిపేట:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి ఓటువేస్తే అభివృద్ధి, సంక్షేమానికి ఓటు వేసినట్లేనని..అదే టీడీపీకి వేస్తే అవినీతి, అక్రమాలు మద్దతు తెలిపినట్లు అవుతుందని పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఉదయం ఆరో వార్డులోని ఎన్టీఆర్ కాలనీ, ఎరుకల కాలనీ, పార్కు బజారు, సంతబజారు, నరసరావుపేట రోడ్డు పక్క నివాసాలు, లక్ష్మినరసింహకాలనీల్లో పర్యటించారు. ముందుగా ఎన్టీఆర్ కాలనీలోని శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు హారతులు ఇచ్చి సాదర స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులతో కలిసి కావటి మనోహర్ నాయుడు ఇంటింటి ప్రచారం కొనసాగించారు. మహిళలు, వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ..వారి యోగక్షేమాలు, సమస్యలు తెలుసుకుంటూ.. కరపత్రాలను పంపిణీ అందరితో మమేకం అయ్యారు. గడపగడపలో సంక్షేమ పాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్ జగనన్నను మరోసారి గెలిపించాలని కోరారు.

**కూటమి బూటకపు హామీల్ని నమ్మొద్దు...**

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కూటమి నాయకులు చెప్పే బూటకపు హామీలను ప్రజలు నమ్మవద్దని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు సూచించారు. గత టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీల ద్వారా ఆ పార్టీ నేతలకు దోచిపెట్టేలా చంద్రబాబు దుర్మార్గపు పాలన సాగించిన విషయాన్ని ఇంకా రాష్ట్ర ప్రజలకు మరువలేదన్నారు. అందుకే 2019 ఎన్నికల్లో బాబుకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారని వివరించారు. 2014 నుంచి 2019 వరకు నియోజకవర్గంలో టీడీపీ నాయకులు చేసిన అవినీతి, అక్రమాల భాగోతం ప్రజలందరికీ తెలిసిందే అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలన్న ఉద్దేశంతో బూటకపు హామీలు ఇస్తున్న ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు ప్రజలు మభ్యపెట్టి ఓట్లు వేయించుకోవాలని చూస్తున్నారన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కూటమి బూటకపు మాటలను నమ్మి మరోమవారు మోసపోవద్దన్నారు.

జగనన్న ఐదేళ్ల పాలన ప్రజా సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా సాగిందని వివరించారు. సంక్షేమపాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్ జగనన్నను మరోసారి గెలిపించాలని కోరారు. ఫ్యాన్గుర్తుపై ఓటువేసి అసెంబ్లీ అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా పి అనిల్కుమార్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు తలహాఖాన్, మాజీ అధ్యక్షుడు ఏవీఎం సుభాని, ముస్లిం సంచారజాతుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ దరియావలి, బైరా కృష్ణ వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశ్చిమ 89వ వార్డులో గనబాబు ప్రచారం



**అక్షర విజేత గోపాలపట్నం:** గ్రేటర్ విశాఖ పశ్చిమ నియోజకవర్గం 89వ వార్డు పరిధి కొత్తపాలెం ప్రాంతంలో వార్డు అధ్యక్షులు బొడ్డేటి విజయ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పెదకంశెట్టి గణ వెంకటరెడ్డి నాయుడు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా గణబాబు వార్డు ప్రజలకు బీసీ డిక్లరేషన్ మరియు సూపర్ శిక్ష పథకాల గురించి వివరించి చెప్పారు, అలాగే పశ్చిమంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న నన్ను విశాఖపట్నం పోటీ చేస్తున్న ఎం శ్రీ భరత్ న సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు, ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ దాడి వెంకట రమేష్, టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# ముస్లింలకు నాటి సీఎం వైఎస్సార్..నేటి సీఎం జగన్ మాత్రమే

- వైఎస్సార్సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు
- టీడీపీ నుంచి వైఎస్సార్సీపీలోకి భారీగా చేరికలు
- 11వ వార్డు ముస్లిం నాయకులు, పలు కుటుంబాలు



**అక్షర విజేత చిలకలూరిపేట** అధికార కాంక్షతో ముస్లిం మైనార్టీలను జగన్నుంచి దూరం చేయాలని చూస్తున్న కూటమి బూటకపు మాటల్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని వైఎస్సార్సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు సూచించారు. పట్టణంలోని 11 వార్డుకు చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు తమ కుటుంబాలతో టీడీపీ నుంచి వైఎస్సార్సీపీలోకి చేరారు. స్థానిక బ్యాంక్ కాలనీలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్ సమక్షంలో గురువారం చేరారు. వారందరికీ పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కావటి మాట్లాడుతూ నవరత్న సంక్షేమ పథకాల ద్వారా ముస్లిం మైనార్టీలకు రూ. 23వేలకోట్లు, మైనార్టీ విద్యకొరకు రూ. 25.88 కోట్ల నిధులు అందించినట్లు వెల్లడించారు. అలాగే మైనార్టీ వర్గాలకు కాంపోనెంట్ యాక్ట్తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉర్దూను రెండో అధికారభాషగా అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికే దక్కుతుందన్నారు. ముస్లిం మైనార్టీలకు మేలు చేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి, ఆ తర్వాత ఆయన తనయుడు సీఎం జగన్కు మాత్రమే సాధ్యమైందన్నారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో ముస్లిం మైనార్టీల ప్రాతినిధ్యాన్ని గణనీయంగా పెంచినది తమ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ముస్లిం మైనార్టీల జీవన ప్రమాణాల మెరుగుకు సర్కార్ తోడ్పాటు ఎప్పుడు ఉంటుందన్నారు. వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చాకా రూ. 50వేల నుంచి రూ. లక్షకు 'జగనన్న షాదీతోఫా' మొత్తాన్ని పెంచి ముస్లిం అమ్మాయిల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. అలాగే దూదేకులకు షాదీతోఫా అమలు పరిచినది వైఎస్సార్సీపీనే అన్నారు. ముస్లిం మైనార్టీల సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కూటమిని వదిలి జగనన్న బాటలోకి వస్తున్నారని తెలిపారు. 11వ వార్డులో టీడీపీ నుంచి వైఎస్సార్సీపీలోకి చేరిన ముఖ్యనాయకుల్లో షేక్ రెహమాన్, షేక్ ఖాసిం, షేక్ సుభాని, షేక్ మనన్,. షేక్ ఫర్కాన్తో పాటు పలు కుటుంబాలు చేరినట్లు తెలిపారు.

## దివ్యాంగుల పిల్లల కోసం అసెస్మెంట్ మెడికల్ క్యాంపు



**అరకులోయ అక్షర విజేత** మండలంలోని స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్, సమగ్ర శిక్ష అమరావతి ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖాధికారి పి బ్రహ్మాజీ, అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్, సమగ్ర శిక్ష, అల్లూరి సీతారామరాజు జిల్లా ఐ ఈ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు అస్సెస్మెంట్ మెడికల్ క్యాంపు మండలంలోని గవర్నమెంట్ ఐస్ క్రీం వద్ద గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఐ ఈ కోఆర్డినేటర్ కె భాస్కరరావు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ప్రత్యేక శ్రద్ధతో చూసుకోవాలని వారిలో ఉన్న లోపాలను గుర్తించేందుకు ఈ మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని , తద్వారా ప్రత్యేక అవసరాల పిల్లలకు సరియైనటువంటి శిక్షణ ద్వారా భవిష్యత్ లో ఒక మంచి స్థాయిలో వారు ఉంటారని చెప్పారు. మండల విద్యాశాఖాధికారి, అరకువ్యాలీ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఇటువంటి క్యాంపులు చాలా అవసరమని ఈ క్యాంపులకు తల్లిదండ్రులు పిల్లలను తీసుకువచ్చి పిల్లలలోని లోపాలను సరిచేసుకోవడానికి ప్రయత్నించాలని కోరారు. డాక్టర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ క్యాంపులో ఏ ఏ పిల్లలు గుర్తించబడతారో వారికి అవసరమైన అప్లియన్స్ కూడా వారికి త్వరలో అందజేస్తామని వాటి ద్వారా పిల్లలు వారి లోపాలను అధిగమిస్తారని తెలిపారు. మహేష్, సమగ్ర శిక్ష, మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లకు ప్రభుత్వం ఇచ్చే సదరన్ సర్టిఫికెట్ గూర్చి మరియు ఎలా ఆన్లైన్ అప్లై చేసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమములో, డాక్టర్లు, వైద్య సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, స్పెషల్ ఎడ్యుకేటర్లు, ఐఇఆర్పీలు కిరణ్ ,అజయ్ ,శ్రీనివాస్ ,కల్యాణి ప్రత్యేక అవసరాలు గల పిల్లలు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ, పీఎంపీల సమస్యల పరిష్కారం, గుర్తింపుకార్డులు: ప్రత్తిపాటి

- ఆర్ఎంపీ, పీఎంపీల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ప్రత్తిపాటి



**అక్షర విజేత చిలకలూరిపేట** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాగానే ఆర్ఎంపీ, పీఎంపీల సమస్యలన్నీ పరిష్కరిస్తామని స్పష్టం చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. పవిత్రమైన వృత్తిలో ఉంటూ గ్రామీణప్రాంత ప్రజల ఆరోగ్యమిత్రులుగా నిలుస్తోన్న వారిని కాపా డుకుని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారాయన. గురువారం చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆర్ఎంపీ, పీఎంపీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రత్తిపాటి మాట్లాడుతూ ఆర్ఎంపీలు, పీఎంపీలు విషయంలో తెలుగుదేశం పార్టీ స్పష్టమైన విధానంతో ఉందన్నారు. ఇదే విషయంలో ఇప్పటికే పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కూడా వారికి మెరుగైన శిక్షణ, గుర్తింపులు కార్డులు అందిస్తామని చెప్పారని గుర్తు చేశారు. కొత్తప్రభుత్వంలో వందరోజుల్లోనే ఆ హామీ అమలు చేస్తామన్న కూటమి విజయం కోసం ఆర్ఎంపీ, పీఎంపీలు కృషి చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. నిజానికి ఆర్ఎంపీలు, పీఎంపీలు లేకపోతే గ్రామీణ ప్రాంతాల్లో మరణాల సంఖ్య ఎంతో పెరిగే ప్రమాదం ఉందన్నారు ప్రత్తిపాటి. ప్రాథమిక చికిత్స ద్వారా గ్రామాల్లో ఎంతోమంది ప్రాణాలను వారు నిలబెడుతున్నారని వారి సేవల్ని ఈ సందర్భంగా కొనియాడారు. మనలాంటి పెద్దదేశం, గ్రామీణ జనాభా అత్యధికశాతం ఉన్న రాష్ట్రాల్లో ఆర్ఎంపీలు, పీఎంపీలు లేకుండా వైద్యులే చికిత్స చేయాలంటే జరిగే పని కాదన్నారు ప్రత్తిపాటి. ఎంబీబీఎస్, పీజీలు చేసిన వారంతా పట్టణాలు వదిలి రాని తరుణంలో గ్రామీణ ప్రాంత వైద్యానికి అర్ఎంపీ, పీఎంపీ లు కీలక వారధులుగా మారారని కితాబిచ్చారు. అరకు లాంటి ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటికీ చాలామంది ప్రజలు ఆమాత్రం సేవలు కూడా అందక ఇబ్బందులు పడుతున్నారని.. ఇప్పటికీ కూడా డోలీల్లో మోసుకెళ్లి వైద్యం అందిస్తున్నారని అన్నారు. అందుకే గ్రామీణవైద్యానికి వెన్నె ముకగా ఉన్న తెలుగుదేశం అధికారంలోకి రాగానే ఆర్ఎంపీలు, పీఎంపీలకు కమ్యూనిటీ హాల్తో పాటు 2సెంట్ల ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. సామాజిక అసోసియేషన్లకు ఒక గుర్తింపు వచ్చేలా చేస్తామని, వారందరికీ ఇంటి స్థలంతో పాటు ఇళ్ల నిర్మాణం, కమ్యూనిటీ హాల్స్ నిర్మించి అందుబాటులోకి తెస్తామని చెప్పారు. ఇదే సమయంలో చిలకలూరిపేట్ నియోజకవర్గాన్ని తాను అభివృద్ధి చేసినంతగా మరెవ్వరూ చేయలేదన్నారు. ఒక్కఛాన్స్ అన్న మాట అని విడదల రజినీ కి అవకాశం ఇస్తే ఐదేళ్లలో నియోజకవర్గాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని.. దోచుకుని పారి పోయారని మండిపడ్డారు. జగన్లాంటి ముఖ్యమంత్రినీ ఎవరూ చూసి ఉండరన్నారు ప్రత్తిపాటి. అతడు పేదల గురించి ఆలోచించే వ్యక్తి అయితే నాసిరకం మద్యం ఎందుకు సరఫరా చేస్తారని ప్రశ్నించారు. నాసిరకం మద్యంతో ఏడాదికి రూ. 30 వేల కోట్ల చొప్పున 5ఏళ్లలో రూ. లక్షన్నర కోట్లు వసూలు చేశారని ఆరోపించారు. జగన్ సరఫరా చేస్తున్న నాసిరకం మద్యం వల్ల కాలేయం, క్లోమగ్రంధి దెబ్బతిని ఆస్పత్రుల పాలయ్యే వారి సంఖ్య పెరుగుతోందన్నారు. అందులో సమిధ లుగా మారుతోంది బడుగు, బలహీనవర్గాల నిరుపేదలే అని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్రెడ్డి బటన్ నొక్కుడు పెద్ద మోసమన్న ప్రత్తిపాటి ఈ ఏడాదిలో ఇప్పటివరకూ 4, 5సార్లు బటన్ నొక్కారని.. కానీ ఎవరి ఖాతాల్లో డబ్బులు పడలేదన్నారు. ఈ మధ్య ఆసరా, విద్యా దీవెన బటన్లు నొక్కినా ఎవరికి రూపాయి కూడా పడలేదన్నారు. 8 లక్షల వరకు సామాజిక పింఛన్లు తొలగించారని మండిపడ్డారు. సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో ఉన్న తాను ఇప్పటివరకు ఐదుసార్లు పోటీ చేశానని, చిలకలూరిపేటలో ఇంతమార్పు గతంలో ఎప్పుడూ చూడలేదన్నారు ప్రత్తిపాటి. గత తెలుగుదేశం ప్రభుత్వం ఇంటికి ఐదారు పథకాలు అందిన పరిస్థితి నుంచి జగన్పాలనలో వాటిలో ఒకట్రెండు పథకాలు వచ్చిన వారు సగం మంది కూడా లేరని... అందుకే పేదలంతా జగన్ను ఓడించాలన్న కసి ఉన్నారన్నారు. ముస్లిం మైనార్టీలైతే వన్సైడ్ ఉండబోతున్నారని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీల్లోనూ అదేమార్పు మొదలైందని, నవరత్నాలు అంటూ చేసిన నవవిధమోసాలకు అంతా జగన్కు తగిన గుణపాఠం చెప్పే సమయ దగ్గరపడిందన్నారు.

## రామ్ మందిర్ ను దర్శించుకున్న ఎమ్మెల్సీ



సిర్పూర్, ఏప్రిల్ 18: కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పట్టణంలోని శ్రీరామ మందిరాన్ని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ దర్శించుకున్నారు. అనంతరం మండల నాయకులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్సీ దండే విఠల్ ను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాణా ప్రతాప్ సింగ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ చదలవాడ నామినేషన్



**అక్షర విజేత,పల్నాడు బ్యూరో:** నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ,జనసేన,బీజేపీ కుటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద బాబు గురువారం నామినేషన్ దాఖలు చేశారు.నరసరావుపేట నియోజకవర్గ ఎన్నికల కార్యాలయంలో ఎన్నికల అధికారి పి.సరోజినికి రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అందచేశారు.డాక్టర్ చదలవాడ నామినేషన్ ను బలపరుస్తు టీడీపీ సీనియర్ నాయకులు వేములపల్లి వెంకట నరసయ్య,మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ మీరవాలిలు ప్రతిపాదిస్తూ నామినేషన్ పత్రాల పై సంతకాలు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద బాబు మీడియాతో మాట్లాడుతూ నరసరావుపేట కుటమి నాయకులు,కార్యకర్తల మద్దతుతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షించే తటస్తులు తనకు ఓట్లు వేసి గెలిపిస్తారన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన ఇన్-ఛార్జ్ సయ్యద్ జిలని,బీజేపీ నాయకులు రంగిశెట్టి రామకృష్ణ,టీడీపీ నాయకులు వేములపల్లి వెంకట నరసయ్య,కపిలవాయి విజయ్ కుమార్,డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు,మన్నవ మోహన్ కృష్ణ,వేల్పుల సింహాద్రి యాదవ్,షేక్ మీరవాలి,కొట్ట కిరణ్,న్యాయవాదులు చంద్ర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మతం పేరుతో దళితుల్ని, రిజర్వేషన్ల పేరుతో మైనార్టీలకు జగన్ మోసం: ప్రత్తిపాటి

**– గిరిజవోలులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి**



**అక్షర విజేత గిరిజవోలు**
రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని నీచమైన రీతిలో మతం పేరుతో దళితుల్ని, రిజర్వేషన్ల పేరుతో మైనార్టీల్ని మోసం చేసేందుకు జగన్ రెడ్డి శతవిధాల ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. కానీ పేదలపక్షపాతి అని చెప్పుకుని అడ్డదారుల్లో అధికారంలోకి వచ్చి, వారి ఉసురే తీసిన జగన్‌రెడ్డికి ఆడబిడ్డల ఉసురు తగలకుండా ఉంటుందా అని ప్రశ్నించారు. నమ్మి ఓటేసిన ప్రతిఒక్కర్ని మోసం చేసిన జగన్‌కు అసలు ఓటడిగే అర్హత ఎక్కడ ఉందని సూటి ప్రశ్నలు సంధించారాయన. నాదెండ్ల మండలం గిరిజవోలు గ్రామంలో గురువారం ఎన్నికల శంఖారావం, సూపర్ సిక్స్ పథకాలపై నిర్వహించిన ప్రచారంలో భాగంగా ఈ మేరకు జగన్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. తెలుగుదేశం అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు, జనసేన నాయకుడు తోట రాజా రమేష్‌తో కలసి ప్రచారం చేసిన ప్రత్తిపాటి ఇప్పటికైనా జగన్‌రెడ్డి నిజస్వరూపాన్ని ప్రతిఒక్కరూ గుర్తించాలని సూచించారు. నవరత్నాల పేరుతో పేదల్ని, రుణమాఫీ, సున్నావడ్డీ పేరుతో డ్వాక్రా మహిళలను, రైతుభరోసా పేరుతో అన్నదాతలందర్నీ అన్యాయం చేశారని వాపోయారు ప్రత్తిపాటి. డ్వాక్రా డబ్బులకు రక్షణ లేకుండా చేశారని. మద్యనిషేధం చేస్తామని చెప్పి అదే మద్యం వ్యాపారంతో పేదల ప్రాణాలు తీస్తున్నారని ధ్వజమెత్తారు. ఎంతసేపూ పేదల బలహీనతల్ని ఎలా సొమ్ము చేసుకోవాలి, వారి డబ్బు ఎలా దోచేయాలన్న దురాలోచన తప్ప నిజంగా ప్రజలకుమేలు చేయాలన్న తలంపే వైకా పాలో ఎవరికీ లేదన్నది స్పష్టమన్నారు. మరీ ముఖ్యంగా మద్యం ఉత్పత్తి నుంచి విక్రయాల వరకు కుటుంబసభ్యులు, బంధువులనే పెట్టుకుని జగన్ వేల కోట్లు దండుకున్నారని తెలిపారు. అలా విచ్చలవిడిగా దోచుకున్న సొమ్ముతో ఏం చేసుకుంటారని.. ఒక్కో ప్యాలెస్‌లో 40 బెడ్ రూమ్‌లు కట్టుకున్నారని.. ఇద్దరికి అన్ని ప్యాలెస్‌లు ఎందుకని ప్రశ్నించారు. వైకాపా అయిదేళ్ల పాలనలో పేదలకు ఒక్క ఇల్లు అయినా నిర్మించి ఇచ్చారా? దళితులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను షరతుల పేరుతో కోసేసింది ఎవరు? దళితులకు తెలుగుదేశం ప్రభుత్వం అందించిన 27 సంక్షేమ పథ కాలు రద్దు చేసిందెవరు? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు ప్రత్తిపాటి. వీటితో పాటు పెరిగిన పన్నులు, ఛార్జీలు, ధరల నుంచి ఉపశమనం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, చంద్రబాబు నాయకత్వంలో మహిళలకు ప్రత్యేకసంక్షేమ విధానాలు అమలవుతాయనీ హామీనిచ్చారు. మంచిని ప్రోత్సహించి, అభివృద్ధికి సహకరించి, అవినీతిని తరిమికొట్టాలని వైసీపీ నాయకులు, కార్యకర్తలను కూడా విజ్ఞప్తి చేస్తున్నాని తెలిపారు ప్రత్తిపాటి. అనంతరం మాట్లాడిన తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు ఎన్నికల ముందు దళితుల్ని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చిన జగన్ అధికారంలోకి వచ్చాక వాటిని నెరవేర్చకుండా ఆయా వర్గాల వారిని నిండా ముంచింది కాక వారిపై దాడులు, హత్యలు, అత్యాచారాల్ని ప్రోత్సహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందాల్సిన రూ. 1.14 కోట్ల సబ్‌ప్లాన్ నిధుల్ని దారి మళ్లించారని, రూ. 2,118 కోట్ల అభయహస్తం నిధుల్ని తినేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విదేశాలకు వెళ్లి చదువుకునేందుకు మాల, మాదిగల కోసం చంద్రబాబు అంబేడ్కర్ విదేశీ విద్యా పథకం ద్వారా రూ. 15 లక్షల ఆర్థికసాయం చేసి విదేశాలకు పంపించారన్నారు. ఆ పథకాన్ని కూడా జగన్‌రెడ్డి రద్దు చేశారని మండిపడ్డారు. చిలకలూరిపేట నియోజవర్గం జనసేన ఇన్‌ఛార్జ్ తోట రాజా రమేష్ మాట్లాడుతూ మోసాలతోనే అధికారంలోకి వచ్చిన జగన్ నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు అంటూనే వారిని దగా చేశారన్నారు. గతంలో వారికి ఉన్న సంక్షేమ పథకాలన్నీ రద్దు చేసిన జగన్‌కు బుద్ధి చెప్పడా నికి ఈ ఎన్నికలే సరైన అవకాశమని సూచించారు. ఐదేళ్లుగా పల్నాడు అభివృద్ధికి పాటుబడిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, చిలకలూరిపేటకు పెద్దదిక్కుగా అన్ని విధాలా అభివృద్ధి చేసిన ప్రత్తిపాటిని ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగానే గిరిజవోలుకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ప్రత్తిపాటి పుల్లారావు సమక్షంలో 10 కుటుంబాలు తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నాయి. వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

# నాటు సారా పట్టుకున్న ఎస్ఐ



**అక్షరవిజేత, రామకుప్పం:** మండల పరిధిలోని చిక్కపల్లి తండా గ్రామానికి చెందిన తిప్పరాజు నాయక్ అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 25 లీటర్ల సారా మరి ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకుని అతనిని రిమాండ్ కు పంపించారు

# తెలుగుదేశం పార్టీకి పైలా బోస్ రాజీనామా



**అక్షర విజేత,ఏలేశ్వరం:** కాకినాడ పార్లమెంటరీ అధికార ప్రతినిధి పైలా సుభాష్ చంద్రబోస్ తెలుగుదేశం పార్టీకి తన కార్యకర్తలతో కలిసి గురువారం రాజీనామా చేశారు.ఈ సందర్భంగా పైలా బోస్ స్వగృహంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోస్ మాట్లాడుతూ పార్టీ పుట్టినప్పుడు పార్టీ కోసం సేవ చేసినప్పటికీ ప్రస్తుత ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి అభ్యర్థిని తమను పక్కన పెడుతుందని,అన్ని అవమానాలు భరిస్తూ వస్తున్నప్పటికీ నేటికీ అభ్యర్థిని ఎటువంటి మార్పు రాకపోవడంతో తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

త్వరలో పార్టీ కార్యకర్తలతో కలిసి నిర్ణయం తీసుకుని ముందుకు వెళ్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సతివాడ రాజేశ్వరరావు, ముచ్చి అప్పలరాజు,శిడగం కన్నారావు, వాగు రమేష్, పైల అయ్యప్ప,కె. గణేష్,తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా సుపరిపాలనను అందించే నాయకుడు మన ప్రత్తిపాటి...

**– 10 వ వార్డు పరిధిలో ఇంటింటికి సూపర్ 6 పథకాలు ప్రచారం....**





**అక్షర విజేత చిలకలూరిపేట:** చిలకలూరిపేట : మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం 7 గంటల కు స్థానిక 10వ వార్డు పరిధిలోనీ చాన్ బజార్ లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఎన్నికల మేనిఫెస్టో లో ప్రజల భవిష్యత్తు కు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పథకం తో పాటుగా గత తెలుగుదేశం ప్రభుత్వ హయంలో చిలకలూరిపేట నియోజక వర్గ పరిధిలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలూ పేద మధ్య తరగతి ప్రజలకోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతో పాటు గా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి కుటుంబానికి ఎంత లబ్ధి జరుగుతుందో ఇంటింటికి వివరిస్తూ చిలకలూరిపేట అభివృద్ధి అంటేనే ప్రత్తిపాటి పుల్లారావు పేరు తప్ప రెండవ పేరు చెప్పటానికి కూడా దరి దాపుల్లో ఎవరు లేరని 25 ఏళ్ళుగా పార్టీలకు అతీతంగా సుపరిపాలన అందించిన నాయకుడా మన ప్రత్తిపాటి పుల్లారావు అని చిలకలూరిపేట నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమం పార్టీలకు అతీతంగా అందరికీ అందించిన విషయం తెలిసిందే. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ జనసైన బిజెపి .ఉమ్మడి కూటమి మద్దతు తో శాసన సభ అభ్యర్థి గా మన అందరి అభిమాన నాయకులు ప్రత్తిపాటి పుల్లారావు గారికి. పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు గారికి. సైకిల్ గుర్తు పై రెండు ఓట్లు వేసి అఖండ మెజార్టీ అందించి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు షేక్ అజారుద్దీన్,సెక్రటరీ షేక్ దరియా వలి, పల్నాడు జిల్లా మైనార్టీ సెల్ నాయకులు ఎస్ ఎమ్ కమల్ బాషా. టిడిపి నాయకులు అబ్దుల్ మజీద్ . జాన్ పిర్.సయ్యద్ సలాం. షేక్ హనీఫ్ బి. సయ్యద్ హుస్సేన్,షేక్ కరిముల్లా ( జిసీయూత్) షేక్ మజహరుద్దీన్, షేక్ మహమ్మద్ రఫీ (ఐ టీడీపి ) షేక్ మన్సూర్,షేక్ అబ్దుల్లా,షేక్ మౌల, షేక్ హాబీబ్ , ఫారుక్ . ఫయాజ్. షరీఫ్. జన సేన నాయకులు . షేక్ మస్తాన్.తదితరులు పాల్గొన్నారు

# అమరావతిని నిర్వీర్యం చేసి జగన్ రాక్షసానందం పొందుతున్నారు

**– అమరావతి నమోనాల ద్వంసానికి జగన్ నిర్లక్ష్యమే కారణం**
**– ఎన్నికల్లో అమరావతి ప్రాంత ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలు జగన్ వ్యతిరేకంగా సుస్పష్టమైన తీర్పు**
**– జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో -కన్వీనర్ పెంటేల బాలాజి**



**అక్షర విజేత చిలకలూరిపేట**
చిలకలూరిపేట: రాజధాని అమరావతి కోట్లాది మంది తెలుగు ప్రజల చిరకాలవాంఛ అని దాన్ని ప్రజల మనసుల్లో నుంచి వైసీపీ ప్రభుత్వం చెరపలేదని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో -కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజి మాట్లాడుతూ రాజధానికి శంకుస్థాపన జరిగిన ప్రాంతంలో అమరావతి నమూనాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని వెల్లడించారు. రాజధాని నిర్మాణం బృహత్తర ప్రణాళిక, అమరావతి నవనగరాల రూపురేఖలను వివరించేలా ఏర్పాటు చేసిన మ్యూజియంలో నమూనా గ్యాలరీని జగన్ ప్రభుత్వంతో పాటు సీఆర్‌డీఏ యంత్రాంగం గాలికొదిలేయడంతోనే అసాంఘిక శక్తులు దీనిని ధ్వంసం చేశారని వివరించారు. 2015 అక్టోబరు 22న ప్రధాని మోదీ చేతుల మీదుగా ఇక్కడ రాజధానికి శంకుస్థాపన జరిగిందన్నారు. ప్రపంచ స్థాయి నగరంగా అమరావతి నిర్మాణం ఎలా ఉండబోతుందో తెలియజేయడానికి గత ప్రభుత్వం ఇక్కడ త్రీడీ నమూనాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణానికి తెదేపా అధినేత చంద్రబాబు రూపకల్పన చేస్తే.. అమరావతిని నిర్వీర్యం చేసి సీఎం జగన్ రాక్షసానందం పొందుతున్నారని మండి పడ్డారు.

**మూడు రాజధానుల పేరుతో ప్రాంతీయ విద్వేసాలు..**

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాజధాని అమరావతిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని బాలాజి ఆరోపించారు. రాజధాని పనులు కొనసాగి ఉంటే ప్రత్యక్షంగా, పరోక్షంగా 10 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చేవని, 125 కేంద్ర ప్రభుత్వ సంస్థల నిర్మాణాలు జరిగేవని తెలిపారు. కాని ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని చిట్టడవిలా మార్చిందని మండిపడ్డారు. ప్రజల ఆకాంక్షలను కాదని మూడు రాజదానుల పేరుతో జగన్ మూడు ముక్కలాట ఆడారని విమర్శించారు. కోర్టుల నుంచి వ్యతిరేక తీర్పులు వస్తున్నా జగన్ అమరావతిపై కక్ష సాధింపు ధోరణితో నిర్లక్ష్యంగా వ్యవహరించారని మండి పడ్డారు. రాజధాని ప్రాంత రైతులు సంవత్సరాల తరబడి రాజధానిని అమరావతినే కొనసాగించాలని ఆందోళన చేస్తున్నా.. జగన్ నిరంకుశంగా వ్యవహించారని, పోలీసులతో ఉద్యమాన్ని అణచివేయాలని చూశారని ఆరోపించారు.దేశంలో రాజధాని లేని ప్రాంతంగా ఏపీ మిగిలిపోయిందని, అభివృద్ధిని అడ్డుకొని జగన్ చరిత్ర హీనుడుగా చరిత్రలో మిగిలిపోనున్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఇందుకు జగన్ దారుణమైన ఫలితాలు చవి చూడబోతున్నారని, అమరావతి ప్రాంత ప్రజలతో పాటు, రాష్ట్రంలోని ప్రజలు జగన్‌కు వ్యతిరేకంగా సుస్పష్టమైన తీర్పు ఇవ్వనున్నారని తెలిపారు.

# యువతను సామాజిక కార్యక్రమాల పట్ల ఆయత్త పరచటానికి యువకుడి సైకిల్ యాత్ర



**అక్షర విజేత :చింతలపూడి** నెల్లూరు జిల్లా కావలి పట్టణానికి చెందిన చింతలపూడి నితిన్ అనే యువకుడు బిటెక్ ( మెకానికల్ ఇంజనీర్) విద్యనుపూర్తిచేసుకుని సమాజంలో యువతను సన్మార్గంలో ప్రయాణింప చేసే ఉద్దేశంతో ఫిబ్రవరి 27వ తేదీన కావలిలో సైకిల్ యాత్రను ప్రారంభించి నెల్లూరు, గుంటూరు, కృష్ణ జిల్లాలలో యాత్ర పూర్తి చేసుకుని 18 వ తేదీ చింతలపూడి చేరుకున్నారు. సామాజిక కార్యక్రమాల పట్ల ఆసక్తి ఉన్న యువతను ఆయత్తపరిచి వారి ద్వారా మరింత సేవా కార్యక్రమాలు చేసేటట్లు వారిని ఉత్తేజపరచటం, దయనందిన జీవితంలో యోగ పట్ల, భగవద్గీత పట్ల ఆసక్తిని పెంచి వాటిని అభ్యసించే దిశగా సందేశం ఇవ్వటం, వ్యాపారం పట్ల ఆసక్తి ఉన్న యువతకు భవిష్యత్తులో మంచి వ్యాపార దృష్టితో అడుగులు వేసేటట్లు సూచనలు ఇవ్వడం ముఖ్య ఉద్దేశ్యంగా తెలియపరిచారు. మరింత సమాచారం కోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 951331151